# విలీన ప్రాంతాలకు హెచ్ఆర్ఏ, సిసిఏ అమలు చేయండి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీ పరిధిలోకి విలీనమైన మున్సిపాలిటీలకు సవరించిన హెచ్ఆర్ఏ, సీసీఏ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ మనుచౌదరికి వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో జీహెచ్ఎంసీ పరిధిలోకి ఇటీవల విలీనమైన మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సవరించిన గృహభత్యం (హెచ్ఆర్ఏ), నగర పరిహారభత్యం (సీసీఏ) అమలు చేయాలని యూనియన్ నాయకులు కలెక్టర్‌ను కోరారు. టీఈజేఏసీ చైర్మన్, తెలంగాణ నాన్‌గెజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాష్‌తో పాటు ఉద్యోగులు కలెక్టర్‌ను కలిశారు.



జిల్లా కలెక్టర్ మనుచౌదరికి వినతిపత్రం అందజేస్తున్న టిఎన్‌జిఓ అధ్యక్షులు రవిప్రకాష్



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

ప్రమాణ స్వీకారం చేయకముందే

## తాగు నీటి కోసం కొత్త బోరు

### ఎన్నికల హామీ నెరవేర్చిన సర్పంచ్ రామేశ్వర్

**మర్పల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఎన్నోవాగ్దానాలు చేసి ఎన్నికల్లోనెగ్గుతారు తర్వాత చేసిన వాగ్దానాలను గాలికి వదిలేస్తారు కాని మర్పల్లిలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మదుగు రామేశ్వర్ గెలుపొందారు. ఎన్నికల సమయంలో కాలనీలో నీటి ఎద్దడిని నివారించుందుకు గెలిసిన వెంటనే బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం చేయకముందే ఇచ్చిన మాట ప్రకారం గురువారం నాడు కాలనీలో నీటి ఎద్దడి నివారణకు బోరు వేయించారు.

## ఆలయ హుండీకి ఎసరు!

### వాటా ఇవ్వాలంటూ పాలకవర్గం డిమాండ్

### నకిలీ రసీదు పుస్తకాలు ఇవ్వాలని ఒత్తిడి

### యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఈవో ఫిర్యాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈవో ఎల్. భాగ్యలక్ష్మి ఆలయ సిబ్బంది తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 18, ప్రభాత వార్త:** దేవుని హుండీలో వేసే దక్షణాను ఆలయ కమిటీ సభ్యులు వాటాలు అడుగుతున్నారని యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఈవో ఎల్. భాగ్యలక్ష్మి ఆరోపించారు. రాబోయే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఎలా నిర్వహిస్తావో చూస్తామని, తమకు సహకరించనందున నిత్యం నానా దూషణలకు పాల్పడుతూ ఆలయ ప్రతిష్టను బజారుపాలు చేస్తున్నారని దేవాలయ కమిటీ చైర్మన్‌తో పాటు డైరక్టర్లపై ఆలయ ఈవో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కమిటీ సభ్యుల దురాగతాలను వెల్లడించారు. పోచారం సర్కిల్ యంనంపేట్ శ్రీ రంగనాథ వేంకటేశ్వర స్వామి ఆలయ ఈవో, సిబ్బందిపై గత కొన్ని రోజులుగా ఆలయ కమిటీ సభ్యులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆలయానికి విచ్చేసే భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇదేమిటని ప్రశ్నించే ఆలయ సిబ్బందిని కమిటీ కార్యవర్గ సభ్యులు తీవ్ర పౌరుష పదజాలంతో దూషణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆలయానికి భక్తులు ఇచ్చే విరాళాలను కమిటీ సభ్యులు కొందరు ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేస్తూ దేవుని సొమ్ము స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాలని తమకు అడిగిన రసీదు బుక్‌లు, ఇవ్వాలని, లేక్కా పత్రం లేకుండా ఆలయ నిధుల నుండి నగదు డ్రా చేసి ఇవ్వాలని తమపై పలుమార్లు ఒత్తిడి తెస్తున్నారని ఈవో ఆరోపించారు. దేవాలయానికి భక్తులు ఇచ్చే కానుకలు బియ్యం, చీరలు అమ్ముకుంటున్నావని తనతో పాటు ఆలయ ఉద్యోగులపై దొంగలుగా చీత్రకరించి ప్రచారం చేస్తున్నారని ఈవో అన్నారు. ఆలయ ఆఫీస్‌కు తాళం వేస్తామని, స్వామి వారి పూజలు, కార్యక్రమాలు ఏలా నిర్వహిస్తారని బెదిరింపులకు పాల్పడుతూ దేవాదాయ శాఖ ఉద్యోగులకు పనిచేయకుండా భాయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఈవో ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీ పాలకవర్గం ఏది చెప్పినా చేయలేమని నిబంధనలు అతిక్రమించకుండా పనిచేయలేమని అన్నారు. దేవాదాయ పరిధిలో లేని భూముల్లో మరుగుదొడ్లు నిర్మించలేమని, ఆలయ ప్రాంగణంలో ఉన్నతాధికారుల అనుమతిలో మరుగుదొడ్లు నిర్మించాలని అనుకుంటే దానికి సిద్దమని అన్నారు. వారి వ్యక్తిగత ఎజెండా అమలుకు ఉద్యోగులైనా తాము నిబంధనలు అతిక్రమించాలేమని అన్నారు. దేవాలయ పెరుచెప్పి దొంగ రసీదులు, లేని పనికి ఖర్చు అయ్యినట్లు చూపించి దేవాలయ నిధులు ఖర్చుపెట్టలేమని అన్నారు. పాలక కమిటీ దేవాలయ అభివృద్ధికి సక్రమమార్గంలో భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా సూచనలు చేస్తే స్వీకరిస్తామని తప్పుడు విధానాలకు అనుగుణంగా పాలకవర్గానికి జై కొట్టాలేమని అన్నారు. దేవాలయానికి అన్ని వర్గాల ప్రజలు రావచ్చని దళితులు రావద్దని ఎక్కడా నేను అనలేదని డైరక్టర్లే తమపై కక్ష్యపూరితంగా వ్యవహారిస్తూ దళితవ్యతికేకియని తమపై ప్రచారం చేస్తున్నారని అన్నారు. పాలకవర్గం సభ్యులు కొంతకాలమే పదవుల్లో ఉంటారని తమకు ఉద్యోగం ముఖ్యమని ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలు పాటించడం ఎంతో ముఖ్యమని అన్నారు. కమిటీ సభ్యులు చెప్పినట్లు వినడం లేదని తమపై కక్ష్యపూరిత్తంగా వ్యవహారించడం సరికాదని, దేవాలయ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహారించడం సరికాదు. దేవాలయం అభివృద్ధి చెందితేనే అందరికి మంచి జరుగుతుందని ఇకనైనా ఆలయ కమిటీ పాలక వర్గ సభ్యులు తమ తప్పు తెలుసుకుని రాబోయే స్వామి వారి వేడుకలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30 వ తేది నుండి ముక్కోటి ఏకాదశ పూజలకు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లగడపాటి భాగ్యలక్ష్మి, క్లర్క్ మనీషా, ఆలయ అర్చకుడు రాఘవాచార్యులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవం

**ఘట్‌కేసర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీ ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో గురువారం 13వ విశ్వశాంతి యాగము ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా అర్చకులు శ్యామ్‌కుమార్, మహేశ్‌కుమార్‌ల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము జరిపారు. లోకకళ్యార్థం ప్రతి నెలా మాస శివరాత్రి రోజు విశ్వశాంతి యాగము నిర్వహిస్తున్నామని దాతలు సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని హోమ నిర్వహణ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్‌లు కోరారు. దేవాలయ వార్షికోత్సవం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గత సంవత్సర కాలంగా ఆలయ అభివృద్ధికి, అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతల పేర్లు శిలాఫలకాన్ని విద్యాసాగర్‌రెడ్డి ద్వారా ఆవిష్కరించారు. ఎదులాబాద్‌కు చెందిన కొండల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఆవరణలో 21 అడుగుల ఎత్తైన శ్రీవీరహనుమాన్ నల్లరాతి విగ్రహానికి త్వరలో భూమి పూజ చేయనున్నామని దాతలు సహకరించి విరాళాలు అందజేయాలని ధర్మకర్త శ్రీశైలం కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, సొసైటీ మాజీ డైరక్టర్ గాయరు విశ్వనాథం, మాజీ వార్డుసభ్యులు ఎర్రోళ్ల మురళీ, బింగి యుగంధర్, అల్లం శంకర్, నాయకులు కుక్కునూరి రాజశేఖర్, కంట్లం ప్రదీప్‌రెడ్డి, కంట్లం నరేశ్, జవాజి లింగం పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న ధర్మకర్తలు

## కాళ్ల పారాణి ఆరక ముందే..

### అత్తింటి వేధింపులకు వివాహిత మృతి

### ప్రేమించి పెళ్లాడిన పరమేష్

### కొద్దికాలానికే కుటుంబ కలహాలు

### రెండు రోజుల క్రితం భర్త తీవ్రంగా దాడి

### ఆస్పత్రికి తరలించేలోపే మృతి

### భర్త పరారీ - కన్నీరుమున్నీరవుతున్న మృతురాలి తల్లిదండ్రులు



అనూష .. (ఫైల్ ఫోటో)

**తాండూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ప్రేమించి పెళ్లి చేసుకుని అత్తారింట్లో అడుగుపెట్టిన కోడలికి ఆ ఇల్లే నరకం అయింది. పెళ్లయిన 8నెలలకే భర్త తన భార్యను కాటికి పంపించాడు. అత్త, భర్త వేధింపులతో పాటు దాడులతో కోడలు బలైపోయింది. దారుణంగా కొట్టి చంపారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని సాయిపూర్‌లో ఈ అమానుష ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వివాహం ఆ అమాయకురాలిని చంపేసింది. ఇందుకు సంబంధించి స్థానికులు, బాధితులు తెలిపిన వివరాలు.. తాండూరు మండలం కరణ్‌కోట్ గ్రామానికి చెందిన అనూష(22), తాండూరు పట్టణం సాయిపూర్‌కు చెందిన పరమేష్‌లు ప్రేమించుకున్నారు. సుమారు 8 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. పరమేష్ ట్రాక్టర్ పనులు, వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. కొన్ని రోజుల నుంచి అత్తారింట్లో అనూషకు కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో భర్తతో కూడా గొడవలు, విభేదాలు చోటుచేసుకున్నాయి. అత్తా, భర్త వేధింపులతో పాటు కొట్టడం ప్రారంభించారు. రెండు రోజుల క్రితం కూడా అనూషను భర్త కొట్టినట్లు స్థానికులు తెలిపారు. గురువారం కూడ అనూషను భర్త, అత్త కొట్టడంతో అనూష నీరసంగా మారింది. వెంటనే భర్త అనూషను పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న భర్త పరమేష్ అనూష మృతదేహాన్ని అక్కడే వదిలేసి పరారైపోయాడు. అనూష మృతిచెందినట్లు తెలుసుకున్న ఆమె కుటుంబసభ్యులు తాండూరుకు చేరుకున్నారు. అనూష మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పట్టణంలో కలకలం రేపింది. ప్రేమించి పెళ్లి చేసుకుని అత్తారింట్లో అడుగుపెట్టిన అనూషకు అత్త, భర్త వేధింపులే కారణమా.. కలలు కన్న కాపురం ఏమైపోయింది.. అంటూ స్థానికులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గండిపేటలో గలీజ్



చెరువు సమీపంలో అక్రమ పామ్‌హౌస్‌ల దృశ్యం

సెప్టిక్‌ట్యాంక్ వ్యర్థాలతో కలుషితం అవుతున్న గండిపేట చెరువు

### తాగునీటి జలాశయంలోకి సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలు

- తనిఖీల నుంచి తప్పించుకోవటానికి ట్యాంకరుపై జలమండలి లోగో
- హిమాయత్‌నగర్ నుంచి తరలింపు
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న స్థానికులు
- జలమండలి ఫిర్యాదుతో డ్రైవర్, ఓనర్‌లపై క్రిమినల్ కేసు
- కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు



సెప్టిక్‌ట్యాంక్ నుంచి వ్యర్థాలు తరలించిన వాహనం



**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** నగర ప్రజలకు మంచినీరు అందిస్తున్న గండిపేట జలాశయం గలీజవుతోంది. సెప్టిక్ ట్యాంకులోని మల, మూత్ర విసర్జన వ్యర్థాలను జలాశయంలో వదులుతున్నారు. ఈ తతంగం ఏన్నాళ్ల నుంచి జరుగుతుందోగానీ.. బుధవారం స్థానికులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని జలమండలి అధికారులకు అప్పగించారు. దీంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ పక్కనే గండిపేట జలాశయం ఉంది. బుధవారం ఇక్కడ ఉన్న కట్టపై ఎఫ్‌టిఎల్ 428 పాయింట్ వద్ద ఓ సెప్టిక్ ట్యాంక్ వాహనం నుంచి మల, మూత్ర విసర్జన వ్యర్థాలను జలాశయంలోకి వదులుతున్నారు. దుర్వాసన రావడంతో గమనించిన స్థానికులు సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్‌ను నిలదీశారు. స్థానికులు జలమండలి అధికారులకు సమాచారం ఇవ్వడంతో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ నరహరి అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను ప్రశ్నించారు. అది శివనాయక్‌కు సంబంధించిన వాహనమని, హిమాయత్‌నగర్ గ్రామంలో నుంచి వ్యర్థాలను తీసుకొచ్చి వదులుతున్నట్లు డ్రైవర్ చెప్పాడు. దీంతో డిజీఎం నరహరి మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

### మున్సిపాలిటి నిర్లక్ష్యమే కారణం

**మొయినాబాద్ :** మొయినాబాద్ మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యంతో గండిపేట చెరువుకు, కలుషిత గండం పట్టింది. ఒకనాడు హైదరాబాద్‌కు జీవజలంగా త్రాగునీరు అందించిన చెరువు, నాడు గండిపేట, ఇమ్మాసాగర్ చెరువులు కలుషితం కాకుడదనే ఉద్దేశంతో జీవో 111ను ఏర్పాటుచేశారు. అధికారుల పర్యావేక్షణ లోపంతో స్వచ్ఛమైనచెరువు వ్యర్థాలతో నిండిపోతోంది. మొయినాబాద్ మున్సిపాలిటిలో మున్సిపల్ కమిషనర్ ఖాజామోహినుద్దీన్ నిర్లక్ష్యం తారస్థాయికి చేరటం వలనే ఈ దుస్థితి వచ్చిందని స్థానికులు మండిపడుతున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటిలో ఇంత జరుగుతున్న మొద్దునిద్రలో మున్సిపల్ కమిషనర్ ఉన్నారా ? అంటు స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆయన ఏ నాడు పరిసార ప్రాంతాలను పరిశీలించన దాఖాలాలు వేవని, మున్సిపల్ వార్డుల్లో తనిఖీలు చేయటం లేదని తెలిపారు. చెరువు ఒడ్డున అక్రమ నిర్మాణాలు చేప్పట్టి నిర్మాణ వ్యర్థాలను చెరువులో పడవేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు

మిగతా 3లో

- ఎలాంటి వ్యర్థాలు కలవలేదు
- ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి శుద్ధి
- ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షిస్తాం: ఎండి అశోక్ రెడ్డి

**పెట్రోలింగ్ సిబ్బందే గుర్తించారు : జలమండలి**

హిమాయత్‌నగర్ గ్రామం వద్ద ఉన్న ఎఫ్.టీ.ఎల్ పాయింట్ నెంబర్ 428 వద్ద బుధవారం ఉదయం 8 గంటల సమయంలో టీజీ 11 టి1833 నంబర్ గల సెప్టిక్ ట్యాంకర్ అక్రమంగా మురుగునీటిని జలాశయంలోకి వదలడానికి యత్నించినట్లు పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. విచారణలో, డ్రైవర్ రామావత్ శివ నాయక్ (33), హిమాయత్‌నగర్ నివాసి నిరంజన్ ఆదేశాల మేరకు ఈ అక్రమ పనికి పాల్పడినట్లు

మిగతా 3లో

## ఓహ్.. మాస్టర్ విలనయ్యాడు

### వెండితెరపై కనిపించనున్న షాద్‌నగర్ రాజు - ఓహ్ సినిమాలో ప్రతినాయకుడి పాత్ర ఛాన్స్ - 6 పాటలకు కొరియోగ్రఫీ

**షాద్‌నగర్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఓహ్.. రాజు మాస్టర్ విలన్ అయ్యాడు.. నిజ జీవితంలో కాదు.. సినీ రంగంలో.. సత్యనారాయణ ఏకారి దర్శక నిర్మాతగా రూపొందుతున్న ఓహ్.. అనే చిత్రంలో రాజు మాస్టర్‌కి ఆరు పాటలకు కొరియోగ్రఫీ చేసే అవకాశంతో పాటు, సినిమాలో విలన్‌గా తెరమీద సత్తా చాటే అవకాశం కూడా లభించింది. షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఓ కళాకారుడికి ఇలాంటి అరుదైన అవకాశం రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఓహ్ సినిమా ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల కాబోతుంది. రఘురాం కథ, కథనం, మాటలు నవనీత్ చారి సంగీతం, వర్షశ్రీ పాటలతో రూపొందుతున్న ఈ చిత్రం అత్యంత ఆసక్తికరంగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా రాజు మాస్టర్ సూపర్ హిట్ అందుకని మరింత ఉన్నందుకు వెళ్లాలని ఆయన శిష్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆశిస్తున్నారు.

**ఇంతింతై ఎదిగిన రాజు..**

షాద్‌నగర్ పట్టణానికి చెందిన కోనేటి రాజు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి నృత్యం నేర్చుకొని నృత్య రంగంలోనే ఇంతింతై ఎదిగారు. షాద్‌నగర్ పట్టణంలో డ్యాన్స్ అకాడమీని ఏర్పాటు చేసి ఎంతోమంది పిల్లలకు నృత్యంలో శిక్షణ ఇచ్చారు.. ఇతని దగ్గర నృత్యం నేర్చుకున్న చిన్నారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు పొందారు. అనంతరం సినీరంగంపై దృష్టి పెట్టిన కోనేటి రాజు ఈటీవీలో వచ్చే శ్రీదేవి డ్రామా కంపెనీలో పలు నృత్యాలకు కొరియోగ్రఫీ చేసి గుర్తింపు పొందారు. క్రమ క్రమంగా సినిమాల వైపు అడుగు వేసి ఇప్పటికి తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేరుకున్నారు. ఇతనికి మంచి భవిష్యత్తు ఉండాలని, షాద్ నగర్ కీర్తిని ప్రపంచానికి చాటాలని కోరుకుంటూ శుభాకాంక్షలు చెబుతోంది.







## సౌండ్ చేస్తే బ్యాండ్ మోగిస్తాం

### ప్రాంగణం దాటి శబ్దం వినిపించకూడదు

### న్యూ ఇయర్ వేడుకలపై మొయినాబాద్ పామ్‌హౌస్ యజమానులకు ఆంక్షలు

### బాధ్యతరహితంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల వార్నింగ్

**మొయినాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** న్యూ ఇయర్ వేడుకల తీవ్రమైన ఆంక్షలు మొయినాబాద్ మండలంలోని ఫామ్‌హౌస్ ఓనర్లతో మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో సమావేశం ఏర్పాటుచేసిన రాజేంద్రనగర్ యోగేష్ గౌతమ్ ఐపిఎస్. డ్యిపూటి కమిషనర్ ఆఫ్‌పోలీస్ రాజేంద్రనగర్ సమావేశం ఏర్పాటుచేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సర వేడుకలోన్ల భద్రత శాంతిభద్రతలకు ప్రత్యేక చర్యలు చేప్పట్టారు, నూతన సంవత్సర వేడుకల్లో బాధ్యతాయుతంగా బట్టబద్ధంగా సురక్షితంగా నిర్వహించాల్సిందిగా స్పష్టం చేశారు, పామ్‌హౌస్‌లలో ఈ వెంట్ ప్రాంగణంలో లేదా పరిసర ప్రాంతాలోన్ల ఎలాంటి గేమింగ్ లేదా బెట్టింగ్ కార్యాకలాపాలు నర్వహించరాదని ఆదేశించారు, ఈవేంట్‌లలో డ్రగ్స్ మత్తు, పదార్థాలు , నార్కోటిక్ లేదా సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం, విక్రయం, నిల్వలు చేయడం జరగకూడదన్నారు, చట్టప్రకారం మాత్రమే ప్రజా భద్రత శృాంతి భత్రలు మరియు సామాజిక బాధ్యతను దృష్టిలో ఉంచుకోని ఈవెంట్ నిర్వహించాలన్నారు, శబ్దకాలుష్య నియంత్రణ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి సీసీటివి కెమెరాలు, డోర్ ఫ్రేమ్ డిటెక్లర్లు, హాండ్ హెల్త్ మెటల్ డిటెక్లర్లు, ఏర్పాటుచేయాలన్నారు, అంతేకాకుండా పామ్‌హౌస్

మిగతా 3లో

## ఈవెంట్ ప్లానర్ చీటింగ్

### ఖర్చులకు రూ.16.5 లక్షలు తీసుకుని ఎగనామం

**జూబ్లీహిల్స్, డిసెంబరు 18, ప్రభాతవార్తః** పెళ్లి కార్యక్రమం నిర్వహణ పేరుతో ఈవెంట్ ప్లానర్ భారీ మొత్తాన్ని తీసుకుని మోసం చేసిన ఘటనపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బీహార్‌లోని పట్నాకు చెందిన ఆనంద్ రాజ్ (29) తన భాగస్వామి మైత్రితాతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. తమ పెళ్లి కార్యక్రమాలను నిర్వహించేందుకు చెక్‌లిస్ట్ ఈవెంట్స్ ద్వారా ఆన్‌లైన్‌లో సంప్రదింపుల ద్వారా సందీప్ చక్రవర్తిని ఈవెంట్ ప్లానర్‌గా నియమించుకున్నారు. సెప్టెంబర్ 8న బంజారాహిల్స్‌లోని జీఎస్ ఛాంబర్స్‌లో ఉన్న కేఫ్ కాఫీ డేలో సమావేశమై, డిసెంబర్ 3, 4, 5 తేదీలకు జార్‌గోల్డ్ లగ్జరీ ఫామ్ రిసార్ట్‌లో వేడుకలు నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పలు దఫాల్లో రూ.16.85 లక్షలను వేడుకల నిర్వాహకులకు చెల్లిం చారు. డిసెంబర్ 2న ఈవెంట్ ప్లానర్ వాట్సాప్ ద్వారా కార్యక్రమం నిర్వహించలేమని తేల్చిచెప్పారు. సందీప్ చక్రవ ర్తి, సుజాత గంగూలీ ఇద్దరు కలిసి తమను మోసం చేశా రంటూ ఆయన బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్కపల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి రికార్డు

### 1,121 ఓట్ల ఆధిక్యతతో విజయం

**మాడ్గుల, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆర్కపల్లి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి కల్లు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి తమ సమీప ప్రత్యర్థులపై 1,121 ఓట్ల మెజార్టీతో రికార్డు సాధించారు. రెండవ స్థానం లో మాడ్గుల మండల కేం ద్రం సర్పంచ్ ముదేంటి రజి త దేవయ్యగౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి ఓట్ల 986 మెజార్టితో గెలుపోందారు. ఇక్కడ ఇద్దరు అభ్యర్థులు పోటీ చేశారు. నాగిళ్ల సర్పంచ్‌గా పాలకుర సంతోషరాజు గౌడ్ 475 మెజార్టీతో బిఆర్ఎస్ విజయం సాధించారు. ఆర్కపల్లిలో మొత్తం సర్పంచ్ అభ్యర్థులు 5గురు పోటీలో ఉన్నారు. 2107 ఓట్లు పోలయ్యాయి. అందులో కళ్ళు భాగ్యలక్ష్మి 1.394 ఓట్లు సాధించగా, తోలు పుష్పలత 24, దండు రజిత 273, మూకురోజు కలమ్మ 176, యాచారం శిరీష 175 ఓట్లు సాధించారు. మరో 65 ఓట్లు చెల్లనివి కాగా కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి 1,121 ఓట్లు మెజారిటీ సాధించి రికార్డు సృష్టించినట్లు తెలుస్తోంది.



## ధర్మగిరి శిరిడి సాయి క్షేత్రం కిటికిట

**రంగారెడ్డి, (శంషాబాద్) డిసెంబరు 18 ప్రభాతవార్త :** శివ పంచాక్షరి నామ జపాలు, శ్రీ శిరిడి సాయి సంకీర్తనలు, శ్రీ గురు దత్తాత్రేయ స్వామి నామస్మరణలతో పాటు ఇతర భజన సంకీర్తనలతో గురువారము శంషాబాద్ పరిధిలోని శ్రీ ధర్మగిరి శిరిడి సాయి క్షేత్రము మారం మ్రోగింది. ధర్మసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివలింగము, సాయిబాబా, దత్తాత్రేయ, ఇతర దేవత మూర్తులకు అభిషేకాలు, అర్చనలు చేశారు. సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. దివ్యాలంకారాలతో ఆలయముల విరాట్లు భక్తులకు దర్శనమిచ్చారు. నామ సంకీర్తనలతో భక్తులు ధరించారు. అనంతరము మహా మంగళ హారతులతో భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద్ కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

## అసమర్థులతో మేడ్చల్‌కి అన్యాయం

-ప్రెస్‌మీట్‌లో సుదర్శన్‌రెడ్డి విమర్శ



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సుదర్శన్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గం అసమర్థుల చేతిలో చిక్కి అభివృద్ధికి నోచుకోవడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. శామీర్‌పేట్‌లో గురువారం నిర్వహించిన జిల్లా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్‌పార్టీల అపవిత్ర కలయిక నియోజకవర్గానికి శాపంగా పరిణమించిందన్నారు. మల్లారెడ్డి తన విద్యా వ్యాపారం, భూదాహం కోసం మాత్రమే ఎమ్మెల్యే పదవిని వినియోగిస్తున్నారే గాని ప్రజలకు సేవలు చేయడానికి కాదని విమర్శించారు. పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి అంశాలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారని, తన హోటల్‌కు సమీపంలోని ఉన్న శామీర్‌పేట్ బిసి రెసిడెన్షియల్ పాఠశాలలో సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులను పలకరించిన పాపాన పోలేదని తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని మల్లారెడ్డిని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు తమ తనయుల రాజకీయ భవిష్యత్తు కోసం నియోజకవర్గ రూపురేఖలను కేకు కట్ చేసినట్లుగా తమ ఇష్టానుసారంగా డివిజన్లను విభజన చేశారని ఆరోపించారు. 50, 60, 70 వేల ఓట్లతో ఒక డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ తమకు మాత్రం అనుకూలంగా ఉండే డివిజన్‌ను 18 వేల ఓట్లతో ఏర్పాటు చేయించి గద్దె నెక్కుదామని దుర్బుద్ధితో పనిచేశారని ఆక్షేపించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంపీ హోదాలో కేంద్రంలోని వివిధ శాఖల మంత్రులతో చర్చించి జాతీయరహదారి, రైల్వే, విద్యాశాఖ పనుల కోసం విరివిగా నిధులు మంజూరు చేయిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి పేదల పక్షాన పెద్దఎత్తున ఉద్యమాలను చేసి ప్రజాకంట ప్రభుత్వాలను గద్దె దింపుతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి తరపున బలమైన గొంతుకగా సమర్థులైన అభ్యర్థులతో ప్రజాక్షేత్రంలో పోటీలో నిలిచి గెలిచే సత్తా బిజెపికి ఉందని సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈసమావేశంలో రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ల బాలేశ్, సముద్రాలహంస కృష్ణగౌడ్, జిల్లా కార్యదర్శి విలాసపురం సుదర్శన్, శామీర్‌పేట్ మండల అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, అనిల్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## కేటిఆర్‌కు ఘట్‌కేసర్‌లో ఘనస్వాగతం



కెటిఆర్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీనివాస్‌గౌడ్, సంజీవరెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** యాదాద్రిభువనగిరి జిల్లాకు వెళ్తున్న బిఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్-ఎమ్మెల్యే కల్వకుంట తారక రామారావుకు ఘట్‌కేసర్‌లో ఆపార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్‌ఎస్‌పార్టీకి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులను అభినందించడానికి కెటిఆర్ రోడ్డు మార్గాన వాహనంలో భువనగిరికి వెళ్తుండగా ఘట్‌కేసర్ సమీపంలోని ఓఆర్‌ఆర్ టోల్‌ప్లాజా వద్ద బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆయనను కొద్దిసేపు ఆపి కండువాలు, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, బోడుప్పల్ ఎంసి అధ్యక్షులు మంద సంజీవరెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు కెటిఆర్‌ను కలిసి కరచానం చేసేందుకు పోటీపడ్డారు. ఈకార్యక్రమంలో పీర్జాదీగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ డొంకెన బిక్షపతిగౌడ్, గడ్డిఅన్నారం ఏఎంసీ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వరిగంటి వెంకటేశగౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ జట్టు జిల్లా కెప్టెన్‌గా సుమంత్, వైస్ కెప్టెన్‌గా అసద్

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 18,ప్రభాతవార్త :** తెలంగాణ టి-20 టోర్నమెంట్‌కు సిద్దిపేట జిల్లా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అరె సుమంత్, వైస్ కెప్టెన్‌గా అసద్ ఎంపికైనట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కలకుంట్ల మల్లికార్జున్ గురువారం తెలిపారు. హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్, ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్స్ జట్టు ఎంపికచేయడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి 45 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఎంపికలో విజయ్‌బాబు, మధు పాల్గొన్నారు.

కాగా ఈనెల 24న రాజ్‌కోట్‌లో జరగనున్న బిసిసిఐ సీనియర్ పురుషుల విజయ్ హజారే ట్రోఫీకి సిద్ది పేట అల్ రౌండర్ అర్బాజ్ ఎంపికపై జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా అర్బాజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో విజయ్, మహేష్, శ్రీధర్, బాబు, మధు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ట్రోఫీకి ఎంపికైనా అల్ రౌండర్ అర్బాజ్

# పరిగిలో బిఆర్ఎస్ ఆధిపత్యం

**19 పంచాయతీలలో విజయకేతనం**

**13 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్**

**మండల,జెడ్పీ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ధీమా**

**బిఆర్ఎస్ సర్పంచ్‌లకు అభిందన**

**పరిగి డిసెంబరు 18 ప్రభాతవార్త :** పరిగి మండలంలో 32 గ్రామ పంచాయతీలకు గాను 19 గ్రామపంచాయతీలలో టిఆర్ఎస్ జండా ఎగర వేసి హవా కొనసాగించింది. 13స్థానలో మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. గురువారం విజయం సాధించిన సర్పంచులు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచులను మాజీ ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ ఎక్కువ స్థానాల్లో గెలవాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ లేకపోయింది. బిఆర్ఎస్ నుండి గెలు పొందిన సర్పంచులు ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్. రాష్ట్ర బిఆర్ఎస్ యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి వివిధ నాయకులు పాల్గొన్నారు.



గెలుపొందిన సర్పంచ్‌లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**బిఆర్ఎస్ సర్పంచులు వీరే**

బర్కత్‌పల్లి-పి భ్రమరాంబ, బసిరెడ్డిపల్లి-ఎం మంజుల, చిట్యాల- సిహెచ్ రాజు, లక్షీ మ్రదేవిపల్లి -జి హన్మయ్య, మాదారం-బి.రాములు, మిట్ట కోడూర్-వి.మాణిక్యం, నారాయణపూర్ సత్యనారాయణరెడ్డి, పేటమాదారం-భూషణ్, రాఘవాపూర్-స్రవంతి, రంగాపూర్-కె మందాకిని, రాపోల్ -హేమలత, రావులపల్లి-జి మంజుల, రూప్‌ఖన్‌పేట్ - జి.అంజిలమ్మ, కుదవంత్పూర్ ఎం. వెంకటయ్య, ఇబ్రహీంపూర్ బి ఆశప్ప, సయ్యద్‌పల్లి-పి.మంజుల, తొండపల్లి జి.

## రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలపై కేసులు

**మోడీ, అమిషా రాజీనామా చేయాలి**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్**

**షాద్‌నగర్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** గాంధీ కుటుంబాన్ని వేధించడమే లక్ష్యంగా రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే నేషనల్ హెరాల్డ్ కేసు దాఖలు చేశారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. సోనియా, రాహుల్‌పై ఇడి ఛార్జిషీటును ఢిల్లీ కోర్టు స్వీకరించడానికి నిరాకరించటం కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిందని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా తమ పదవులకు రాజీనామా చేయాలని కోరుతూ శంషాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఎమ్మెల్యే మాట్లాడారు. 1938లో స్వాతంత్ర్య సమరయోధులు ఈ (నేషనల్ హెరాల్డ్) పత్రికను ప్రారంభించారనీ, దీనిని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు మనీలాండరింగ్ వంటి విషయాలతో ముడిపెట్టి అప్రతిష్ట పాల్జేందుకు ప్రయత్నిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఈడి ద్వారా కేసుల్ని పెట్టిస్తోందన్నారు. ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయం న్యాయానికి అనుకూలంగా ఉందన్నారు. సత్యం గెలిచిందనీ కోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని అన్నారు. ధర్నాకు మాజీ పిప్పి శివశంకర్ గౌడ్, తదితర నియోజకవర్గ పార్టీ నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు

**పంచాయతీ ఎన్నికల తీరుపై మాజీ ఎమ్మెల్యే బక్కని ఆవేదన**

**షాద్‌నగర్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికలలో డబ్బు, మద్యం ఏరులై పారిందని తెలంగాణ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ గెలుపే ధ్యేయంగా చాలా మంది లక్షలాది రూపాయల నగదు పంపిణీ చేశారని వివరించారు. ఎన్నికల్లో పెట్టిన డబ్బులు మళ్ళీ ఎలా రాబట్టుకుంటారో అందరికీ తెలుసని ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా పతనమయ్యాయని బక్కని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో మార్పు రావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. లేకపోతే నిజాయితీగా సేవ చేసుకునే వారు డబ్బులు లేని వారు ఎన్నికలకు భయపడి దూరంగా మిగిలిపోతారని, తద్వారా సమాజం భ్రష్టు పట్టిపోతుందని ఆందోళన వ్యక్తం చేవారు. ఎన్నికలలో రాజకీయంగా చేస్తున్న విమర్శలు హద్దులు దాటిపోతున్నాయని చెబుతూ పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వంటి ప్రముఖులు కూడా నియంత్రణ పాటించక పోవడం శోచనీయమన్నారు. రాజకీయాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు తగదన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు

## ప్రజల్లో చులకన కాకుండా పనిచేయండి

**కొత్త సర్పంచ్‌లకు ఎమ్మెల్యే హితవు**

**షాద్‌నగర్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** పల్లెపోరులో వార్డు సభ్యులుగా తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు గ్రామస్థుల ఆశీర్వాదంతో విజయం సాధించారు. ఎన్నికల వేళా గ్రామస్థులకు ఇచ్చిన హామీల్లో భాగంగా అధికార పార్టీతోనే అభివృద్ధి పరుగులు పెడుతుందని సంక్షేమ ఫలాలు అందిం చేందుకు తోడ్పాటు దక్కుతుందనే విశ్వాసంతోనే స్థానిక ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు బూర్గుల వార్డ్ సభ్యులు.ఇదే క్రమంలో వార్డ్ సభ్యులను కలుసుకున్న ఎమ్మెల్యే ఎన్నికల కురుక్షేత్రంలో విజయం సాధించిన వార్డ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా ఎంతో బాధ్యతయుతంగా మసులుకోవాలని గ్రామస్థులు కట్టబెట్టిన పదవికి వన్నె తెచ్చేల నడుచుకోవాలని పార్టీలు మారుతూ ప్రజల్లో చులకన కాకూడదని తనపై నమ్మకంతో తనను నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అండగా ఉంటానని రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి, స్థానల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలనీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న గ్యారంటీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించాలని ఆ దిశగా ప్రతిఒక్క వార్డ్ సభ్యులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కవిత పరుశురాం, సత్యం, మాజీ వార్డ్ సభ్యులు మర్గాని మాధవి రాజు గౌడ్, కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ రాజు గౌడ్, యాదయ్య, మహిపాల్,



ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

## నేడు గురుకుల్‌లో సామూహిక వందేమాతరం

**ఘట్‌కేసర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సామూహిక వందేమాతరం గీతాలాపాన జరుగుతుందని ఎబివిపి ఘట్‌కేసర్ కమిటీ తెలిపింది. వందేమాతరం గీతం 150 సంవత్సరాల వేడుకలో భాగంగా గురుకుల్ మైదానంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు సామూహిక వందేమాతరం కార్యక్రమం నిర్వహిస్తున్నామని విద్యార్థులు, నాయకులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎబివిపి నాయకులు కోరారు.

## శ్రీరాములు నిజాయతీ..

**నందిగామ, డిసెంబరు, 17 ప్రభాతవార్త:** నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా రంగాపూర్ గ్రామానికి చెందిన ముచర్ల శ్రీ రాములు వ్యవహ రించి పలువురి మన్న నలు చూర గొన్నాడు. తనకు దొరికి సెల్ ఫోన్‌ను పోగొట్టు కున్న బీహార్ వలస కార్మికుడి అడ్రస్ తెలుసుకొని అప్ప గించాడు. శ్రీరాములు నిజాయితీని పలువురు అభినందిస్తున్నారు.



దొరికిన సెల్ ఫోన్ బీహార్ వలస కార్మికునికి ఇస్తున్న శ్రీరామ్

## పారదర్శక పాలన అందించండి

**నందిగామ, డిసెంబరు 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్



నందిగామలో చేగురు సర్పంచి ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా పాలనలో సర్పంచులుగా ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలిచిన ప్రజా ప్రతినిధులందరూ పారదర్శక పాలన అందించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో చేగూరులో సర్పంచ్ గా గెలిచిన మంకాల శ్రీశైలం, ఉప సర్పంచ్, ఆవుల మంద శివశంకర్, బుగ్గని గూడ బుగ్గ సాలయ్య ఎమ్మెల్యే పూలమాలలు వేసి శాలువాలు వేసి సత్కరించారు. చేగూర్లో వార్డు సభ్యులుగా గెలిచిన స్వాతి సురేష్ యాదవ్, కావలి అర్చన భీమయ్య యాదవ్, ఎం భాస్కర్ గౌడ్, సోలిపేట విగ్నేశ్వరి శ్రీను గౌడ్, మహమ్మద్ ఖలీద్, పప్పే పూజిత ప్రవీణ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి మర్రెడ్డి, ఎల్లికట్ట కృష్ణయ్య, పబ్బే నరేందర్, ధరూర్ సతీష్ పటేల్, మంచన్పల్లి అంజన్, రాజు రెడ్డి మహమ్మద్ అజ్గర్ ,మాంకా సురేష్, కావాలి భీమయ్య , సోలిపేట శ్రీను ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

**భోజనం వడ్డిస్తున్న ఇన్స్పెక్టర్ రామయ్య**

## అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద వితరణ

**నందిగామ, డిసెంబరు 17, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం హైదరాబాద్ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ రామయ్య అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రామయ్య మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు తన వంతు ఉడుత భక్తిగా అన్న ప్రసాద వితరణ చేసే భాగ్యం కల్పించినందుకు అయ్యప్పకు రుణపడి ఉంటామనీ పేర్కొన్నారు. హరిహర పుత్రుడు అయ్యప్ప అందరికీ మంచీ జరిగేలా ఆశీర్వదించాలని అయ్యప్పని వేడుకున్నారు. ఇన్స్పెక్టర్ వెంట సిడి తండా వార్డ్ మెంబర్ మాధవి లక్ష్మణ్ నాయక్, పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఇన్స్పెక్టర్ రామయ్య

# విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**శామీర్‌పేట, డిసెంబరు18, ప్రభాతవార్తః** ఆరోగ్యవంతంగా ఉంటేనే విధులు సక్రమంగా నిర్వహిస్తారని విధి నిర్వహణతో పాటు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సిఐ శ్రీనాథ్ అన్నారు.గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఈస్ట్ మారెడ్‌పల్లిలోని శనాయ్ ఆసుపత్రి డైరెక్టర్‌లు అర్జున్ దీన్ దయాల్,అంకిత దీన్ దయాల్ సౌజన్యంతో పోలీసు సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు ఎప్పుడూ బిజీగా ఉంటారని వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడంతో పలు వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు.విధులు ఎంత ముఖ్యమో కుటుంబం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని అన్నారు.వైద్య పరీక్షలకు సహకరించిన శనాయ్ ఆసుపత్రి డైరెక్టర్లకు,డాక్టర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అశోక్ పిలై మాట్లాడుతూ వైద్య పరీక్షల్లో భాగంగా బిపి,షుగర్, థైరాయిడ్, ఆర్‌బిఎస్,కొలస్ట్రాల్,సిబిపి లాంటి పరీక్షలు చేయించడం జరిగిందన్నారు.పరీక్షల్లో వచ్చిన అనంతరం సంబందిత డాక్టర్లను కలిసి వారి సలహ మేరకు మందులను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు,ఎస్ఐలు సోమిరెడ్డి ,క్రిష్ణ,రమేష్,మార్కెటింగ్ మేనేజర్ మచ్చేందర్ యాదవ్,ల్యాబ్ టెక్నిషియన్ షియన్ వంశీ,సుమన్, సంపూర్ణ ,హీనా తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సిఐ శ్రీనాథ్

## దోమ మండలములో గెలిచిన సర్పంచులు

**దోమ, డిసెంబరు18, ప్రభాతవార్తః** దోమ మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీలకు గాను 5 గురు సర్పంచులు ఏకగ్రీవం కాగ 31 గ్రామ పంచాయతీలకు బుధవారం నాడు ఎన్నికలు జరిగాయి. ఉదయం7 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగగా అనంతరం ముందుగా వార్డు సభ్యుల లెక్కింపు జరుగగా సామంత్రం వరకు వార్డు సభ్యుల పలితాలు వెళ్ళడించారు.సర్పంచ్‌ల పలితాలు రాత్రివరకు కొనసాగి ఫలితాలు వెళ్ళడించారు.దోమ మండల కేంద్రములో మాలిశివకుమార్‌రెడ్డి (కాంగ్రెస్),గోడుగోనిపల్లిలో గుజు దశరథ్‌రెడ్డి(కాంగ్రెస్),మైలారం గ్రామములో కాంగ్రెస్ పార్టీ బలర్చిన కెతవత్ శివరాణి(రాములు నాయక్),బాస్పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి తలారిఅనంతయ్య (కాంగ్రెస్),తిమ్మయపల్లి గ్రామంలో హరిజన్ రమేశ్ (కాంగ్రెస్),దొంగఎన్కపల్లిలో స్వతంత్ర అభ్యర్థి వెంకట్ శ్రీయరెడ్డి,శివారెడ్డిపల్లిగుడాటి లక్ష్మమ్మ (కాంగ్రెస్),దిర్సంపల్లిలో తలారివిజయలక్ష్మి(బిఆర్ఎస్),ఖమ్మంనాచారంలో దోరిశెట్టి బిచ్చిలింగం (బిఆర్ఎస్),కొండాయపల్లిలో ముంగిమల్ల పద్మమ్మ(బిఆర్ఎస్), బ్రాహ్మన్‌పల్లిలో బోయరవి(కాంగ్రెస్), బోంపల్లిలో ముద్దంవిజయ (బిఆర్ఎస్),అయినాపూర్‌లో రజితగౌడ్(కాంగ్రెస్),పలుగుతాండాలో దుబ్యానాయక్ (బిఆర్ఎస్),బడెంపల్లిలో శంకర్‌నాయక్(కాంగ్రెస్) ,బట్లచందారంలో పద్మమ్మ,బుద్లాపూర్‌లో మోతేబాబు(బిఆర్ఎస్), గూడుర్‌లో చాకలిఉషారాణి((కాంగ్రెస్) ,గోన్యానాయక్‌తాండా లోశంకం (బిఆర్ఎస్), కొత్తపల్లిలో బట్టోళ్ళ సగుణ సుందరి(కాంగ్రెస్), మల్లోపల్లిలో బోయిని సుగుణమ్మ (కాంగ్రెస్),మోత్కూర్‌లో కొత్తపేట ఆనంద్(కాంగ్రెస్),ఉట్‌పల్లిలో శ్రీనివాస్‌రెడ్డి(బిఆర్ఎస్),పోతిరెడ్డిపల్లిలో రేణుక(కాంగ్రెస్),పాలెపల్లిలో లాటరి పద్దతితోబచ్చన్నగారి సుజాత (కాంగ్రెస్),గుండాల్‌లోపార్వతమ్మ (కాంగ్రెస్),గంజిపల్లిలో మంజుల (బిఆర్ఎస్),దాదాపూర్‌లో ఉరగవల్లి క్రిష్ణవేణి(బిఆర్ఎస్) ,గెలుపొందారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



**శామీర్‌పేట,డిసెంబరు18,ప్రభాతవార్తః** రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందిన సంఘటన గురువారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.సిఐ శ్రీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్‌టిసి బస్సు సమ్మర్ గ్రీన్ రిసార్ట్ ఎదురుగా అతి వేగంగా వస్తున్న బస్సు నడిపి అదే దారిలో ముందు వెళ్తున్న బైక్‌ని ఢీ కొట్టాడు.కౌకూర్ గ్రామానికి చెందిన తూర్పటి లక్ష్మీ (40)కి తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది.బైక్ నడుపుతున్న పసుపుల ప్రసాద్‌గౌడ్‌కి కుడి కాలు,కుడి భుజంకి గాయాలయ్యాయి.శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం**



రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న కలెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు

**పటాన్‌చెరు, డిసెంబరు 18, ప్రభాత వార్త**

క్రీడలు వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్‌చెరు మండలం ఇస్నా పూర్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ (టిజిఎస్‌ఆర్‌ఇఐఎస్)లో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం గురుకులపాఠశాలలో జాతీయ జెండాతోపాటు స్పోర్ట్స్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడా కారులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి 11వ స్పోర్ట్స్ మీట్‌కు సంగారెడ్డి జిల్లా వేదిక కావడం ఎంతో సంతోష కరమన్నారు. నిత్యజీవితంలో ముఖ్యంగా అమ్మాయి లకు క్రీడలు, ఫిట్నెస్ అత్యంత అవసరమని తెలిపారు. పాఠశాల, కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల్లో ప్రావీణ్యం సాధించిన క్రీడాకారులు విద్య, ఉద్యోగాలు మాత్రమే కాకుండా జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జిల్లాలో జరగడం హర్షించదగ్గ విష యం అన్నారు. క్రీడా పోటీల నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. క్రీడల ద్వారా అమ్మాయిలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, క్రీడాశాఖలు అన్ని క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో గెలుపుతో వచ్చే పతకాలు మాత్రమే గొప్పవి కాదని, క్రీడల్లో పాల్గొనడమే నిజమైన విజయమని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వివిధ సం క్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలల్లో చదివే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు 35 విభాగాలకు చెందిన నిష్ణాతులైన కోచులతో విద్యార్థులకు వారికి ఆసక్తి ఉన్న క్రీడలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిలో అర్హత గల పీఈటీలు, పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్య క్రమంలో గురుకుల కోఆర్డినేటర్ కల్పన, పటాన్‌చెరు తహసీల్దార్ రంగారావు, అధికా రులు, ప్రిన్సిపాళ్లు, పీఈటీలు, పీడీలు, ఉపాధ్యా యులు, విద్యార్థి నులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లష్కర్ కార్పొరేషన్ దీక్షకు తలసాని మద్దతు



తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన పవన్‌కుమార్ గౌడ్ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్తః**
లష్కర్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం జరుగుతున్న పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. లష్కర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 19 వ తేదీన ఇందిరా పార్కు వద్ద దీక్ష చేపట్టనున్న నేపథ్యంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ని ప్రతినిధి బృందం గురువారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి మద్దతు కోరారు. లష్కర్ కార్పోరేషన్ ఏర్పాటు ఆవశ్యకత ను పవన్ కుమార్ గౌడ్ వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దీక్ష కార్యక్రమంకు హాజరై తమ సంఘీభావం తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, సభ్యులు శైలేందర్,సునీల్, బాబురావు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

## వందేమాతరం దీక్ష ఆచరించి దేశభక్తిని చాటాలి



వందేమాతరదీక్ష బుక్‌ను ఆవిష్కరిస్తున్న నాగశ్రీధర్, మధు, ఓంకారేశ్వర్ తదితరులు

**హైదరాబాద్,డిసెంబరు 18,ప్రభాతవార్త:**
భరతమాత గడ్డలో పుట్టిన ప్రతీ ఒక్కరూ భారతీయులేనని దేశం రక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సైనికులే కానక్కరలేదని దేశభక్తిని చాటు కునే ప్రతీ పౌరుడూ ముందుకు సాగాలన్నదే వందేమాతరం దీక్ష సంకల్పమని వందేమాతరం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు చెన్నూరి నాగ శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో దేశభక్తులు వందేమా తరం దీక్ష ఆచరించి దేశ భక్తిని చాటుకోవాలన్నారు. ఈమేరకు గురువారం నగరంలోని నల్లకుంట్లలోని నిత్య జనగనమన కేంద్రం లో జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి సీనియర్ జర్నలిస్టు నేలంటి మధు, ఓంకారేశ్వర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై ప్రతీ సంవత్సరం జనవరి 26,ఆగస్టు 15 పవిత్ర దినాలను పురస్కరించుకుని వందే మాతరం దీక్ష చేపట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశంలోనే తొలి సారిగా వందేమాతరం దీక్షను నగరంలోని నల్లకుంట్ల నిత్యజనగన మన వేదికగా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఈ దీక్షను ఆచరించేవారు 11 రోజుల పాటు నిత్యజనగనమన, జెండావిష్కరణ లో పాల్గొనాలన్నారు. ఇటీవల దేశ ప్రధాని నరేంద్రమోది ఇచ్చిన వందేమాతరం పిలుపు మేరకు యువకులు, ఉత్సాహ వంతులు ఈ దీక్షను పాటించాలని వారు కోరారు.

## అంబేద్కర్ వర్సిటీలో ముగిసిన మూడు రోజుల కార్యశాల



కార్యశాలలో పాల్గొన్న ఆచార్యులు, ఉద్యోగులు, సిబ్బంది.

**జూబ్లీహిల్స్, డిసెంబరు 18, ప్రభాతవార్తః**
డా. బీ. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటి, సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా సహకారంతో ఉద్యోగ అవకాశాల కల్పన, మార్గదర్శకాలతో కోర్సుల అభివృద్ధి అంశంపై నిర్వహించిన మూడు రోజుల కార్యశాల గురువా రం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ఆచార్య పుష్ప చక్రపాణి హాజరై మాట్లాడుతూ ఉద్యోగ సామర్థ్య నైపుణ్యాలను పాఠ్యాంశాల్లో ఎలా చేర్చాలనే అనే అంశాలపై ఆచరణాత్మక శిక్షణ ఇవ్వడంపై ఈ మూడు రోజుల కార్యశాల దృష్టి సారించిందన్నారు. ఇందులో ఇరవై ఏడు మంది యూనివర్సిటీ అధ్యాపకులు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా 12 కోర్సులను ఉపాధి సామర్థ్య నైపుణ్యాలతో కలిపి కోర్సులను ఎలా అభివృద్ధి చేయాలి అనే దానిపై సమగ్రంగా శిక్షణను ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యశాల రాబోయే రోజుల్లో ఉపాధి సామర్థ్య, ఎంబెడెడ్ పాఠ్యాంశాలను రూపొందించడానికి కీలకంగా మారనుం దని వివరించారు. ఈ శిక్షణా తరగతులకు కృష్ణా విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. వెంకయ్య మార్గదర్శకత్వం వహించారు. ఆయన ఉపాధి ఆధారిత కోర్సులను అభివృద్ధి చేసే ప్రక్రియలో అంబేద్కర్ విశ్వవిద్యాలయానికి ఎల్లప్పుడు సహాయం చేయడానికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొ.పల్లవి కాబ్డే, ఈ.ఎం.ఎం.ఆర్.సి. డైరెక్టర్ ఆచార్య డి. రవీంద్రనాథ్ సోలమన్, పలు విభాగాల డైరెక్టర్లు విశ్వవిద్యాలయ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్తః**
నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ కుమ్మరిగూడకు చెందిన రాగి రమేష్ గారి సతీమణి లక్ష్మీ గారు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చేరి చికిత్స ఖర్చుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారిని సంప్రదించడంతో ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి ప్రభుత్వానికి లివీది కోసం దరఖాస్తు చేయడం జరిగింది . ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 3,25,000/ రూపాయల ఎల్‌ఓసీని గురువారం పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మె ల్యే శ్రీగణేష్ బాధిత దంపతులకు అందజేసి వారు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.పేద ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యం ఇస్తుందని, చికిత్స నిమిత్తం ఏ అవసరం వచ్చినా నిమ్స్ వైద్యులతో మాట్లాడు తానని బాధిత దంపతులతో ఎమ్మెల్యే అన్నారు.లివీది ని అందజేసి న సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, మురళీ ముదిరాజ్, నాగరాజు, మురళీ తదితరులు ఉన్నారు .

## అక్రమ కట్టడాలను అరికట్టాలి : బిక్షపతి యాదవ్



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నిజాంపేట్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
బాచుపల్లి మండలం జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూములలో వెలుస్తున్న అక్రమ కట్టడా లను అరికట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి మండలం ఎమ్మార్వో వనితా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడు తూ బాచుపల్లి మండల పరిధిలోని వివిధ సర్వే నెంబర్ల లోని ప్రభుత్వ భూములలో అక్రమంగా వెలుస్తున్న కట్టడా లపైన తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేస్తు న్నారని అన్నారు. రాత్రికి రాత్రి కాలనీలు వెలుస్తున్నాయ ని, కొంతమంది పేరు ఉన్న ప్రజాప్రతినిధులు మరి కొంతమందిని అడ్డుపెట్టుకొని అమాయకులైన ప్రజలకు గవర్నమెంట్ భూములలో వెలుస్తున్న ప్లాట్లను వారికి అంటగడుతున్నారని అన్నారు. పూర్తిగా నిర్మాణాలు అయిన తర్వాత కూల్చివేయడం ద్వారా అమాయక ప్రజ లు నష్టపోతున్నారని, స్ప్రింగ్ వ్యాల్యూ, డబుల్ బెడ్ రూమ్, జర్నలిస్ట్ కాలనీ, వద్ద గల ప్రభుత్వములలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. అంతేకాకుండా వాటికి రోడ్లు ఎలక్ట్రిసిటీ మీటర్లు ఎవరి అండదండలతో వస్తున్నాయో ఎంక్వయిరీ చేయాల ని కోరారు. సర్వే నెంబర్ 191లో ప్రభుత్వ భూమిని కాపాడాలని గతంలో పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కలిసి వినతి పత్రాల సమర్పిస్తే కొంతవరకు మాత్రమే కంచె వేయడం జరిగిందన్నారు. అయ్యప్ప స్వామి టెంపుల్ ముందున్న కొండ వెనకాల జరుగుతున్న అక్రమ కట్టడాలపైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో అడ్డదారిన బిల్డింగులు కడితే ఆ బిల్డింగ్ లో హైడ్రా ఎందుకు కూల్చి వేయడం లేదని, తురకచెరువు రాజధాని సమీప ప్రాంతంలోని ప్రభుత్వ భూములలో , మల్లికార్జున స్వామి టెంపుల్, గోకరాజు గంగరాజు కాలేజీ రోడ్డు, ఇందిరమ్మ కాలనీలలో బాహాటంగానే జెసిబిలతో చదును చేస్తూ కార్ల పార్కింగ్, కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని ప్రభుత్వ భూము లలో షాపులు పెడుతూ డబ్బులను దండుకుంటున్న వారి ని ఆపేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచ టని అన్నారు. బాచుపల్లి ఎమ్మార్వో వనిత రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడడానికి హైడ్రా రంగనాథుని కలిసి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతి నిధి దాసి నాగరాజు, నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచి న్, శ్రీనివాస్ గుప్తా, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, కార్యదర్శి కౌశిక్ నాయుడు, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

**-పిసిసి ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్**



మీడియాతో మాట్లాడుతున్న పిసిసి ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్

**హైదరాబాద్,డిసెంబరు 18 ప్రభాతవార్త :**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు,మెదక్ పార్లమెం ట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2005లో యూపిఎ కాంగ్రెస్ ప్రభుత్వం 'నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్' చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. 2009లో దీని పేరు మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టంగా మార్చడం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకు అదే పేరుతో ఈ పథకం కొనసాగడం జరిగిందని వివరించారు. ఇప్పుడు కేంద్రంలో మోడీ ప్రభు త్వం ఈ చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం తీసుకుస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని పేదలకు జీవనోపాధి భద్రత కల్పించి వలసలను తగ్గించిందన్నా రు.గత 20ఏళ్లుగా ఆర్థికంగా కూడా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ పథకం ఉపాయోగపడిందన్నారు.గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న గాంధీ ఆలోచ నలకు విరుద్ధంగా నేడు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజివిక మిషన్‌గా పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శిం చారు. ఈ పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తీసివేయడం ద్వారా గాంధీజీ ఆలోచనలు విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి కండ్లకు కట్టిన ట్లు కనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణ యాన్ని ఉపసహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### అంగన్‌వాడీ చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ



పోషకాహార కిట్లను అందజేస్తున్న జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, డిసెంబర్ 18 ప్రభాతవార్తః**
కంటోన్మెంట్ ఒకటో వార్డులోని బాపూజీ నగర్ లో గల అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పోష కాహార కిట్లను పంపిణీ చేశారు. డ్రై ఫ్రూట్స్ తో పాటు చాక్లెట్లు బిస్కెట్లు, పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు సైతం అందజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చదివే పేద పిల్లలకు ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అం దించాలన్నారు. కార్యక్రమంలో నేతలు సాయిబాబా యా దవ్, నరసింహ , అజిత్ కళ్యాణ్ చరణ్ సింగ్, అంగ న్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు కళ, వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోమతి, ఆశా వర్కర్ గౌతమి, ఆర్ పి అనూష తదితరులు పాల్గొన్నారు

### రామచంద్రరాజు మృతి టిడిపికి తీరని లోటు

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**

**ముషీరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ అభిమాని, ఎన్టీఆర్ ఆశయాల సాధనకై నిరంతరం కృషి చేసి, ఎన్టీఆర్ రాజుగా పేరు పొందిన రామచంద్రరాజు అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా విచారం వ్యక్తం చేశారు. గురువారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ రాజు సంస్మరణ సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాజు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించిన అనంతరం సాయిబా బా మాట్లాడుతూ టీడీపీ స్థాపించక ముందునుంచే ఎన్టీఆ ర్ వీరాభిమానిగా ఉన్న రాజు ఎన్టీఆర్‌కు అన్ని విషయాల లో చేదోడు వాదోడుగా ఉండేవారని గుర్తు చేశారు. రాజు మరణం అటు ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగుదేశం పార్టీకి కూడా పూడ్చలేని లోటని అన్నారు. కార్యక్ర మంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, నాగు నగేష్, తడక వినోద్, అనిల్‌కురుమ, రవి, యాదగిరి పాల్గొన్నారు.

### గబ్బర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ప్రేమ్ కుమార్

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ లోధా అపార్ట్మెంట్ ప్రక్కన ఉన్న జిహెచ్ఎంసి గ్రౌం డ్‌లో గబ్బర్ స్పోర్ట్స్ శేషుబాబు, తుంగల నాయుడు, వి ష్ణు తేజ, శంకర్, శ్రీకాంత్, విన్నకోట వారి ఆహ్వానం మేరకు గబ్బర్ ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, జెఎన్‌టియు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మౌనికారెడ్డి నందకుమార్ తదితరులు పాల్గొన్నారు. క్రికె ట్ టోర్నమెంట్‌ను ప్రేమకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. అనంతరం నిర్వాహకులు వారికి పూలబొకె ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్స హించే ఇలాంటి టోర్నమెంట్లు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని తెలిపారు. మరికొన్ని సంస్థలు వివిధ క్రీడలను నిర్వహిస్తూ సమాజంలో స్నేహభావం, సామాజిక బాధ్య తను పెం పొందించాలని కోరారు. కార్యక్రమంలో జనసే న పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలి గినీడి ప్ర సాద్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, బండిరెడ్డి గోపి, క్రీడాభిమానులు, పాల్గొన్నారు.

### గాంధీ కుటుంబాన్ని బిజెపి టార్గెట్ చేస్తోంది

**:హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు సైపుల్లా**

**చార్మినార్,డిసెంబరు 18 ప్రభాతవార్త :** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపు ల్లా బిజెపిపై తీవ్ర ఆరోపణలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్సుమెంట్ డైరక్టరేట్ (ఈడీ) చర్యలకువ్యతి రేకంగా కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డు పెట్టుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి కాంగ్రెస్ అగ్రనేత లు సోనియాగాంధీ,రాహుల్ గాంధీలను వేధిస్తున్నారని, ఈ కేసులు పూర్తిగా రాజకీయ కక్షతో,చట్ట విరుద్ధంగా పెట్టినవని ఆయన తెలిపారు.న్యాయంపై పూర్తి నమ్మకం ఉందని,చివరికి న్యాయమే గెలుస్తుందని ఆయన తెలియ జేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లాతో పాటు పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ



**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ దీనబంధు కాలనీలో శ్రీనివాస్ గురుస్వామి, స్వామి వినోద్ గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామి దివ్య దర్శనం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం గురుస్వాముల ఆశీస్సులు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినం దించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాటా డుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యతను పెంపొందిస్తాయని అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో సుఖశాంతులు నెలకొ నాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గురుస్వా ములు, భక్తులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి తీర్పు పాలక, ప్రతిపక్షాలకు చెంపపెట్టు

**-జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్**

**హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త:**
పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రధాన ప్రతిపక్షాలకు చెంపపెట్టులా బిసిలు తీర్పు ఇచ్చారని 42శాతం రిజర్వేషన్ ఆశచూపి అమలు చేయని పాలకులపై నిరసన వ్యక్తం చేసిన తీర్పుగా స్పష్టమైందని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో గురువారం సంఘకార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ రెండేళ్ల పాలన పై ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా నిరసన తెలిపారన్నారు. ముఖ్యంగా బిసిలకు స్థానిక సంస్థల కోటాలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేసి గవర్నర్ వద్దకు పంపి చేతులు దులుపుకున్నారని విమర్శిం చారు. ఢిల్లీలో ధర్నాలు చేయడం రాజకీయ జిమ్మిక్కు అన్నా రు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటులో 200పైగా ఉన్న ఎంపిలు ఎందుకు బిసి బిల్లు పై ప్రశ్నించడం లేదని అన్నారు. పార్లమెంటులో బిసి బిల్లు పెట్టించేలా అధికార ఎన్‌డిఎ కూట మి సర్కార్ పై ఒత్తిడి పెంచాలని సూచించారు. ఇక తెలం గాణలో పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాలకు గట్టి హెచ్చరికగా మారాయన్నారు అధికారంలో ఉన్నామన్న అహంకారంతో ప్రజా సమస్యలను పక్కనపెట్టిన పాలకులకు ఈ ఎన్నికల్లో నామమాత్రపు విజయమే దక్కింది. ఆశించిన స్థాయిలో ప్రజా మద్దతు లేకపోవడంతో అధికార పార్టీకి 'పాస్ మార్కులే గాని గెలుపు కాదు' అన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయన్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన చెందారు. గ్రామాల్లో బలంగా ఉన్నామంటూ ఊదరగొట్టుకున్న ప్రతిపక్షం పంచా యతీ ఎన్నికల్లో చతికిలపడిందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయలేక, కేవలం మాటలకే పరిమి తమైన రాజకీయంతో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలు ప్రతిపక్షానికి పరాజయమే అన్నారు. ఈ ఎన్నికల్లో అసలైన విజేత బిసి వర్గాలే అని అభివర్ణించారు. ప్రభుత్వ పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా బిసిలను కేవలం ఓటు బ్యాంక్‌గా పరిగణించడాన్ని ఆగ్రహించి ఓటు రూపంలో వ్యతి రేకించామని తెలిపారు. బిసి రిజర్వేషన్ల అమలు, సామాజిక న్యాయం, ఆర్థిక భద్రత వంటి కీలక అంశాలను పట్టించుకోని రెండు ప్రధాన పార్టీలపై ప్రజలు బహిరంగంగా తిరస్కరణ ముద్ర వేశారని గవ్వల భరత్ అన్నారు.
పార్టీల గుర్తులకన్నా కులాల, సామాజిక వర్గాల ఆత్మగౌరవమే ముందని నిరూపిస్తూ గ్రామస్థాయిలో బిసి అభ్యర్థులను భారీగా గెలిపించారు.

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ నేతలు



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్‌యాదవ్



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు.

**జూబ్లీహిల్స్, డిసెంబరు 18, ప్రభాతవార్తః**
నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌ను వేధిస్తున్నం దుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేప ట్టిన జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గ నేత లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ గురువారం ఉదయం యూసుఫ్‌గూడలోని తన కార్యాలయం నుంచి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి నిరసన ర్యాలీకి తరలివెళ్లారు. గాంధీ భవన్ నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివెళ్లడమే కాకుండా బీజేపీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ నిరసన కార్య క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మీనాక్షి నటరా జన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి టీపీసీసీ కార్యదర్శి, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీకి పెద్దఎత్తున తరలివెళ్లారు. కార్య క్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఖైరతాబాద్ డీసీపీ అధ్యక్షుడు మోతె

### ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయం : బండి రమేష్



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్‌పల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. భరత్ నగర్ కాలనీలో ని యువసేన గ్రౌండ్‌లో యునైటెడ్ క్రిస్టియ న్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల కు బండిరమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవి తాన్ని త్యాగం చేశారని ఆయన జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ప్ర పంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. నిర్వా హకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరుల కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దీపక్ జాన్, తూము వేణు, నయీమ్, మోసిన్, జగదీష్, వెంకటేష్, జాన్సర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థిని పట్ల పిటి మాస్టర్ అసభ్య ప్రవర్తన

**-5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష**

**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
తేది: 30-08-2016 నాడు స్పోర్ట్స్ మీట్ గచ్చిబౌలిలో ఉన్నందున, ఓ ప్రైవేట్ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థినులు, పీటీ టీచర్ డి. సురేష్ కలిసి వెళ్లారు. అక్కడ 8వ తరగతి చదువుతున్న విద్యార్థినితో పీటీ టీచర్ డి. సురేష్ స్కూల్ బస్‌లో మిస్ బిహేవియర్ చేసినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ ఐ డి.బి. ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేశారు. ఈ కేసులో గురువారం జి. ప్రభా కర్ రెడ్డి సరైన సాక్ష్యాధారాలతో వాదోపవా దాలు చెశారు. స్పెషల్ పోక్ సో కోర్ట్, మేడ్చల్ న్యాయాధిపతి అయిన కె. వెంకటేష్ నెరస్థుడిపై నేరం రుజువు అయినందున, నేరస్తుడు పీటీ టీచర్ దప్పులపూడి సురేష్ (35)కు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.3,000 జరిమానా విధించినట్లు పేట్ బషీరాబాద్ ఇన్స్పెక్టర్ కె. విజవర్ధన్ తెలియజేసారు.

## ఉత్సాహంగా సాగుతున్న టిటిఏ సేవాడేస్

**లబ్ధిదారులకు ట్రైసైకిళ్లు, కృత్రిమ అవయవాల పంపిణీ**



**హైదరాబాద్,డిసెంబరు 18,ప్రభాతవార్త:**
తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) సేవా డేస్ 2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో సేవ కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈమేరకు గురువారం పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో శారీరక వైకల్యం ఉన్న అవసరమైన వారికి కృత్రిమ అవయవాలు, ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్లు పంపిణీ చేశారు.టీటీఏ అధ్యక్షుడు నవీన్ రెడ్డి మల్లిపెద్ది, టీటీఏ మెగా కన్వెన్షన్ కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి చింతారెడ్డి, రమేష్ రెడ్డి దేవరం, యూత్ కమిటీ ఛైర్ ప్రణవి మల్లిపెద్ది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకా ర్యక్రమంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు హాజరై సద్వినియోగం చేసుకున్నా రు. ఈ సందర్భంగా నవీన్ మల్లిపెద్ది మాట్లాడుతూ. టీటీఏ వ్యవస్థాపకుడు డా. పైళ్ల మల్లారెడ్డి, ఏసీ ఛైర్ డా. విజయపాల్ రెడ్డి, ఏసీ కోఛైర్ డా. మోహన్ రెడ్డి పటోళ్ల, ఏసీ సభ్యులు భరత్ రెడ్డి మదాది, శ్రీని అనుగు, మాజీ అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరుకుంట్ల, సేవా డేస్ కోఆర్డినేటర్ విశ్వ కందితో పాటు కార్యక్ర మానికి హాజరై పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం, కృతజ్ఞత భావం టీటీఏ సభ్యులు, వాలంటీర్లకు మరిన్నో సేవలు చేయాలనే తపన కలిగించిందని తెలిపా రు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సేవ, కరుణ, సామాజిక అభివృద్ధి అనే టీటీఏ లక్ష్యాలను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని, టీటీఏలో భాగస్వాములై ఆశ, సంరక్షణ, సాధికారతను తెలంగాణ సమాజమంతటా విస్తరించేందుకు ముందుకు రావాలని టీటీఏ నాయకులు పిలుపునిచ్చారు.

## మున్సిపాల్టీ నిర్లక్ష్యమే కారణం

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు అందినా స్పందిచాటం లేదని వివరించారు. ఎఫ్‌టిఎల్ వరకు ఎలాంటి నిర్మాణాలు చేయకుండా జలమండలి అధికారులు అడ్డుకుంటున్నారని, కాని ఎఫ్‌టిఎల్ అనుకొని ఫామ్‌హౌసులు, ఫంక్షన్‌హాల్‌లు చేప్పట్టి అక్కడ విందు వినోదాలు చేసుకుని వ్యర్థాలను చెరువులోకి పడేస్తున్నారని చెప్పారు. మొయినాబాద్ మున్సిపాలిటి ఏర్పడి సంవత్సరం అవుతున్నా కనీసం ఇప్పటి వరకు ఒక్క సెప్టిక్ ట్యాంకర్‌ను ఏర్పాటుచేయలేదన్నారు.

### రౌడీషీటర్లూ బుద్ధిగా మసులుకోండి : ఎసిపి సుధాకర్

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 18 ప్రభాతవార్త :** పాతబస్తీ బండ్లగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు గురువా రం చాంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ ఏ.సుధాకర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనవసరమైన విషయాలలో తలదూర్చి నేర్పా లకు పాలనపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సత్ప్రవర్తనతో మెలిగి కుటుంబ సభ్యులతో సంతోషం గా ఉండాలన్నారు. నేరాలు చేసి జైలుకు వెళితే కుటుంబ సభ్యులు రోడ్డుపాలవుతఆరని హెచ్చరించారు. రౌడీషీటర్లపై నిరంతరం పోలీసులు నిఘా ఉంచుతారని ఏసీపీ సుధాకర్ స్పష్టం చేశారు.

## గండిపేటలో గలీజ్

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించారు. ఈ ఘటనలో జలమండలి అధికారులు ప్రధానంగా మూడు అంశాలను గుర్తించారు. సదరు ట్యాంకర్ ఎటువంటి అనుమతి లేకుండా హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి (జలమండలి) లోగోను వినియోగించారు. ప్రజలను, అధికారులను నమ్మించి, తనిఖీల నుంచి తప్పించుకోవడానికి ఈ విధంగా లోగోను వాడినట్లు తేలింది. ఈ వాహనం బోర్డులో నమోదు చేయబడలేదు. అలాగే నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షి ంచాలని బోర్డు కోరింది. రక్షి త జలాశయంలో మురుగునీరు కలపడం వల్ల లక్షలాది మందికి సరఫరా అయ్యే తాగునీరు కలుషితమై ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది.

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: జలమండలి ఎండి**

ఉస్మాన్ సాగర్ జలాశయంలో మురుగునీటిని పారబోసినట్టు సోషల్ మీడియా వేదికగా ప్రచారం అవుతోందని తమ దృష్టికి వచ్చిందని, ఒక ట్యాంకర్‌ను తమ డిజిఎం పట్టుకొని మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో లారీ డ్రైవర్, ఓనర్‌లపై క్రిమినల్ కేస్ నమోదు చేసారని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి తెలిపారు. అలాగే జంట రిజర్వాయర్లలో చుట్టుపక్కల నుంచి సీవరేజ్ వాటర్ అప్పుడప్పుడు వస్తుందని జలాశయానికి రెండు వైపులా ఎస్టీపీలు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. మరో ఆరు నెలల్లో ఆ ఎస్టీపీలు పూర్తయితే ఆ ప్రాంతంలోని నుంచి వచ్చే సీవరేజ్‌ని కూడా 100 శాతం ట్రీట్మెంట్ చేయడానికి వెసులుబాటు దొరుకుతుందని ఎండీ వివరించారు.
అలాగే ఉస్మాన్‌సాగర్‌లో ఎలాంటి వ్యర్థాలు కలవలేదని, ఈ ఘటనపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐఎస్ ప్రమాణాలతో మూడంచెల క్లోరిన్ ప్రక్రియ ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, కాబట్టి డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించిన ఎలాంటి సమస్య లేదన్నారు. జలమండలి గండిపేట నీటిని ఆసిఫ్‌నగర్, మీరాలం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు తరలించి ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షి స్తామని ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. అక్కడ నీటి సరఫరాలో జలమండలి ఇప్పటికే మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియ పద్ధతిని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. మొదటి దశలో నీటి శుద్ధి కేంద్రాల (డబ్ల్యూటీపీ) వద్ద, రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల (ఎంబీఆర్) వద్ద, చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. తాగునీటి వనరులను కలుషితం చేసే ఏ చర్యలనైనా బోర్డు సహించబోదని.. అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎండి అశోక్ రెడ్డి హెచ్చరించారు.

## సౌండ్ చేస్తే బ్యాండ్ మోగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పరిసర ప్రాంతాల్లో ఈవేంట్ సమయంలో అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు, వైద్య సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలిని, నగ్న నృత్యాలు అశ్లీల హావభావాలు అభ్యంతరకర ప్రదర్శనలు పూర్తిగా నిషేదమన్నారు, ఈవెంట్ ప్రాంగణములో సీసీకెమరాల ద్వారా నిష్కృమన ద్వారాలు పార్కింగ్ ప్రాంతాలు, డ్యాన్స్ ఫ్లోర్ , ఫుడ్ కోర్టులు, బార్ కౌంటర్‌లను కవర్‌చేసేలాల సీసీకెమెరాలను ఏఆర్పాటుచేయాలని అన్నారు, సంగీత శబ్దం ప్రాంగణం దాటి వినిపించకూడదన్నారు, విధుల్లోన్ల ఉన్న పోలీసుల అధికారులు జారీచేసే ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే క్రిమినల్ కేసులు, బహుషత్‌లో అనుమతులు రద్దు చేయబడుతాయని డిసిపి హెచ్చరించారు,

# ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలి

**సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులుపాత్లావత్ రవి నాయక్**

**పూటోని గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ భాస్కర్ నాయక్‌కు ఘన సన్మానం**

**కేశంపేట, డిసెంబరు 18, ప్రభాత వార్త :** కేశంపేట మండల పరిధిలోని పూటోనీగూడ గ్రామంలో నూతనంగా గెలుపొందిన గ్రామ సర్పంచ్ చప్లి భాస్కర్ నాయక్‌ను సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవినాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ



సర్పంచ్‌ను సన్మానిస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్,తదితరులు

కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులుసచిన్ నాయక్, కేశంపేట్ మండలం ఉపాధ్యక్షులు నేనావత్ రవినాయక్ స్టార్ యూత్ అధ్యక్షులు రాజునాయక్ యువకులు పాల్గొనిసేవాలాల్ మహారాజ్ ఫోటో అందజేసి, పూల బొకే శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులుపాత్లావత్ రవి నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్‌లు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుండాలని కోరారు. గ్రామ అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గోగు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అనుభవజ్ఞులైన వైద్యులు అమెరికా నుండి రాక**

**కేశంపేట, డిసెంబరు 18, ప్రభాత వార్త :** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో గోగు బ్రదర్స్ గోగు వెంకట్ నారాయణ రెడ్డి,గోగు శివవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం ) ఉదయం 10 గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ గోగు సుధీర్ రెడ్డి, డాక్టర్ గోగు సుజన్ రెడ్డి, డాక్టర్ గోగు శ్వేత రెడ్డి అమెరిక నుంచి రానున్నారని తెలిపారు . అనుభవాజ్ఞులైన డాక్టర్లతో వైద్య పరీక్షలు రక్తపోటు, షుగర్ ఉచిత వైద్య సలహాలు, మందులు అందించబడతాయి. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... లేమామిడి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది అన్నారు. ఈ శిబిరంలో వివిధ ఆరోగ్య పరీక్షలు వైద్య సలహాలుఉచితంగా మందులు అందించ బడతాయన్నారు. అలాగే గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చినవారికి భోజనం సౌకర్యం గ్రామ ప్రజలకు ఏర్పాటు చేశామని తెలిపారు.



# గ్రామ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన వార్డు సభ్యులు,నాయకులు**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్**

**కేశంపేట, డిసెంబరు 18, ప్రభాత వార్త :** రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లేమామిడి గ్రామ 9వ వార్డు సభ్యులు అల్వాల



పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

వినోద్ కుమార్ తోపాటు ఇతర బిఆర్ఎస్ నాయకులు షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి చెందడంలో కుంటుపడ్డాయని రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇళ్లతో, ఉచిత కరెంటు రేషన్ కార్డులు సబ్సిడీ వంటగ్యాసులతో పాటు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. లేమామిడి పంచాయతీలోని తుర్కలపల్లి గ్రామానికి 25 లక్షల రూపాయల వ్యయంతో మహిళా సంఘం భవనం కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తక్షణమే 25 ఇండ్లను కేటాయిస్తున్నట్లు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ వీరేశం మార్కెట్ డైరక్టర్ కర్ణాకర్, భాస్కర్, గ్రామస్తులు రఘపతి,ప్రకాష్ గౌడ్.గోపాల్ గౌడ్.శ్రీనివాస్ గౌడ్.శ్రీహరి గౌడ్.అశోక్ గౌడ్.అరవింద్ గౌడ్.రాజేంధర్ గౌడ్.నరేష్ గౌడ్.కిరణ్ గౌడ్.దేవేందర్ గౌడ్.విశాల్ గౌడ్,సంపంగిరాజు, సంపంగి రాములు, ఒర్సు నర్సింహ్మ ,బాలాజి.కిషన్.వెంకటేశ్ .నర్సింహ్మ ,వెంకటయ్య,నిర్మల్, రాజశేఖర్,శివా,కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# బస్సులు నడపాలని వినతి

**మేడ్చల్, డిసెంబరు 18, ప్రభాత వార్త :** మేడ్చల్ నుండి రావల్‌కోల్ మీదుగా బస్వాపూర్ వరకు నడుస్తున్న బస్సును కొక్కొండ వరకు పొడిగించాలని, వంటిమామిడికి బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ ఆ గ్రామ నాయకులు మేడ్చల్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. ప్రతిరోజు ఒకే బస్సు నడవడంతో విద్యార్థులకు సరిపోక విద్యార్థులు పైచదువులకు దూరమవుతున్నారని వినతిలో పేర్కొన్నారు. కొక్కొండ నుండి ప్రతిరోజు 200 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు వివిధ విద్యా సంస్థలకు వెళుతున్నారని, సరిపోను బస్సుల సౌకర్యం లేక వారు ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. మేడ్చల్ నుండి వంటిమామిడి బస్సు సర్వీస్సు ఉదయం 9గంటల లోపు మేడ్చల్‌కు చేరుకుంటే విద్యార్థుల చదువులకు ఆటంకం కలగదన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ గ్రామ వార్డు సభ్యుడు, బిసి సేన విద్యార్థి సంఘాం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్, వార్డు సభ్యులు భరత్ కుమార్, ప్రవీణ్, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

# అయ్యప్ప స్వాములకు అన్న వితరణ చేయడం అదృష్టం

**-మున్నూరు యుగేందర్ స్వామి**

**-37 రోజులుగా కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమం**

**కేశంపేట, డిసెంబరు 18, ప్రభాత వార్త :** అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములకు అన్న వితరణ చేయడం అదృష్టం అని మున్నూరు యుగేందర్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గత 37 రోజులుగా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం కేశంపేట గ్రామానికి మున్నూరు వరలక్ష్మి యుగంధర్ దంపతులు అయ్యప్ప స్వాములకు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిరుమలే గౌడ్, రమణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, జాంగిర్,అయ్యప్పలు యుగంధర్, గోపాల్, మహేష్,మనోహర్, శివ, పవన్ కుమార్ రెడ్డి,మహేష్, చందు, పాండు, రవి స్వాములు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డిస్తున్న మున్నూరు వరలక్ష్మి యుగంధర్ దంపతులు

# మహాదేవ శివాలయంలో ప్రత్యేక పూజలు

**కొడంగల్ రూరల్, డిసెంబరు 18 (ప్రభాతవార్త):** మాస శివరాత్రి సందర్భంగా కొడంగల్ పట్టణంలోని మహాదేవ శివాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ భజన కమిటీ ఆధ్వర్యంలో శివలింగానికి లింగాష్టక పారాయణం, పంచామృత అభిషేకం, విశేష అలంకరణ తదితర పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# జోరుగా సాగునీటి కాలువ పూడిక తీసే పనులు

దుద్యాల్, డిసెంబరు 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గోపెమ్మ చెరువు ఆయకట్టు సాగునీటి కాలువ పూడిక తీసే ప నులు జోరుగా సాగుతున్నాయి. యాసంగి సాగునీటి అవసరాలకు అ నుగుణంగా కాలువ పూడిక తీయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య పేర్కొన్నారు. జనవరి చివరి కల్లా నాట్లు వేసుకోవడం వల్ల మంచి దిగుబడి సాధించవచ్చుని అన్నారు. ఆయకట్టు కింద 110



కాలువ పూడికతీత పనులు చేస్తున్న దృశ్యం

# హెచ్‌ఆర్ఏ పెంపు పట్ల హర్షం

**కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్ కార్యాలయం సిబ్బంది**

**రంగారెడ్డిఅర్బన్,డిసెంబరు18,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు హెచ్‌ఆర్ఏ 11శాతం నుండి 24శాతంకు పెరిగినందుకు కలెక్టర్ కార్యాలయం సిబ్బంది కలెక్టర్ సి.నారాయణరెడ్డిను కలిసి హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపిపారు. అనంతరం జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి అధ్యక్షతన గురువారం జరిగిన టీజీవో కార్యవర్గ సమావేశంలో 24శాతం హెచ్‌ఆర్ఏ పెంపుకు కృషిచేసి కలెక్టర్‌కు ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు చెప్పాలని, పెంపుకు సహకరించిన టీజీవో సెంట్రల్ అసోసియేషన్ కృషి మరువతేనిది అన్నారు. రిటైర్మెంట్ తర్వాత ఖాళీ అయిన అసోసియేట్ అధ్యక్ష పదవికి నూతనకంటి వెంకట్‌ను అసోసియేట్ అధ్యక్షుడిగా నియమించుటకు ఏకగ్రీవంగా తీర్మానంచేశారు. జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు కలెక్టర్ కార్యాలయం కొంగరకలాన్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ఏను పెంచినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారి చేశారు. తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం చొరవతో సాధ్యం అయింది అన్నారు. గత 3 సంవత్సరాలుగా (ఆర్థికంగా నష్టపోయిన) బాధపడుతున్న మా ఐడిఓసి కొంగరకళాన్ ఉద్యోగులకు పెద్ద ఉపశమనం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కంటి వెంకట్, శాంతి శ్రీ, అనిత, రాకేష్, సైదమ్మ, పద్మావతి, బాలరాజ్ గౌడ్, బాలేశ్వరి, మసూద్ అలీ, పావని మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న సిబ్బంది

# హౌస్ ఓనర్స్ స్వంత నిధులతో భూగర్భడ్రైనేజీ ఏర్పాటు



అన్నోజిగూడ శ్రీ సాయిగణేశ్ ఎన్‌క్లేవ్‌లో కాలనీవాసులు తమ స్వంత నిధులు వెచ్చించి భూగర్భడ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటున్నా కాలనీ అధ్యక్షుడు, బీజేపీ సర్కిల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 18, ప్రభాత వార్త :** పోచారం సర్కిల్ అన్నోజిగూడ శ్రీ సాయిగణేశ్ ఎన్‌క్లేవ్‌లో హౌస్ ఓనర్స్ తమ స్వంత నిధులతో భూగర్భడ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డుపైన మురుగునీరు ప్రవహించి కంపుకొట్టేదని వారు వాపోయారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందుపడుతున్నా విషయాన్ని గతంలోనే పలుమార్లు మున్సిపల్ అధికారులకు, నాయకులకు విజ్ఞప్తి చేసినా స్పందించకపోవడంతో తామే నిధులు సేకరించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు కాలనీ అధ్యక్షుడు బీజేపీ పోచారం సర్కిల్ అధ్యక్షుడు నానావత్ సురేశ్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రొఫెసర్ సదానందం, నరేందర్ రెడ్డి, నర్సింహరెడ్డి, ఠాగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏనాడైన ప్రజాపాలన చేశారా

**మాజీ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

**కీసర, డిసెంబరు18, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎంపిగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారని ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి,కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్ ప్రశ్నించారు. గురువారం కీసరలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎంపిగా, ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మీరు నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఎంపిగా ఉన్నప్పుడు జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డును ఎత్తేసే ప్రక్రియలో మీకు అధికారం ఉన్నా ఏమి చేయలేకపోయారన్నారు. అప్పుడు గుర్తుకు రాని చెత్త డంపింగ్ యార్డు నేడు ప్రజాపాలనలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు ఎన్నో సంక్షేమ పథకాలు పొందుంతుంటే వాటిని ప్రక్కదారి పట్టించేందుకు పనికి మాలిన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లో ఎకరం భూమి 170 కోట్లు పలికితే కీసరలో కోటి రూపాయలు పలుకుతుందని చెప్పారు కదా, దీనికి కారణం మీరు కాదా అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గానికి ఒక్క ఐటి కంపెనీ,మెడికల్ కాలేజీ,ఇండస్ట్రీలు ఎందుకు తేలేదని అన్నారు. మీ కాలేజీలు,యూనివర్సిటీలు,స్కూల్‌లను అభివృద్ధి చూసుకున్నారు తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికలప్పుడు డబ్బులు ఖర్చు పెట్టి గెలవడం తరువాత వాటిని ఎలా సంపాదించుకోవాలో ఆలోచించడం తప్ప ఏనాడైన ప్రజాపాలన చేశారా అని ప్రశ్నించారు. అధికార పార్టీలో 15 సంవత్సరాలు ఉండి నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.



కీసరలో విలేఖరులతో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్

# నిబంధనలు ఉల్లంఘించిన ఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి

## ఎంపిడిఓకు వినతి పత్రం అందజేసిన దేవనోనిగూడ వార్డుసభ్యులు

**పూడూరు, డిసెంబరు18, ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనలు ఉలంగించిన ఆర్ఓ,పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలని దేవనోనిగూడ గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఎ.రాంచెంద్రయ్య,పి. ప్రకాష్,ఎం. అంజయ్య,శ్రావ్య,ఎన్.దస్తయ్యలు గురువారం పూడూరు ఎంపిడిఓ పాండుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 8 వార్డులు ఉండగా 17వతేదీన జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తమ వర్గంనుండి ఐదుగురు వార్డు సభ్యులు ఎన్నికయ్యారని వివరించారు. అయితే ఆర్ఓతోపాటు పంచాయతీ కార్యదర్శి ప్రణాళిక ప్రకారం తమ వర్గానికి ఉప సర్పంచ్ పదవిని ఇవ్వకుండా తమకు అపోజిట్‌గా నిల్చొని సర్పంచ్‌గా ఎన్నికైన వ్యక్తి వర్గానికి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. వచ్చే 22తేదీలోపల తమ వర్గానికి చెందిన వ్యక్తికి ఉపసర్పంచ్ పదవి ఇవ్వాలని, లేనిపక్షంలోతామంతా మూకుమ్మడిగా రాజీనామా చేసి మళ్లీఎన్నికలకు వెళతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉదాన్‌రావు అశోక్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



పూడూరు ఎంపిడిఓ పాండుకు వినతిపత్రాన్ని ఇస్తున్న దేవనోనిగూడ పంచాయతీ నూతన వార్డుసభ్యులు

# తహసీల్దార్ ఎదుట బైండోవర్

**చేవెళ్ల, డిసెంబరు18, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనకు పాల్పడిన పలువురిని తహసీల్దార్ ఎదుట గురువారం బైండోవర్ చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సింగప్పగూడలో ఈ నెల 14న జరిగిన సర్పంచ్ ఎలక్షన్స్ నందు జరిగిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమంల్ ఎండీ అలీ, షేక్ ఫయాస్, అలీ హస్నన్ అలియాస్ ఇర్ఫాన్, ములుగు ప్రమోద్ రెడ్డి, మొహమ్మద్ అర్షద్, మొహమ్మద్ ఆదిల్, మొహమ్మద్ ఫెరోజ్, మొహమ్మద్ అద్నాన్ అలియాస్ అడ్డూ, మొహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ అస్లాం, మొహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ జాఫర్ పాషా, ములుగు రవి కిరణ్ రెడ్డి మరియు మహమ్మద్ సుమేర్ అవాంఛనీయ ఘటనలకు పాల్పడ్డారని ఈ విషయమై నిందితులను చేవెళ్ల తహశీల్దార్ బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఏమైనా ఘటనలకు పాల్పడితే రూ. 5 లక్షల జరిమానా విధించడం జరుగుతుందని తాసశీల్దార్ హెచ్చరించారు.

# ప్రజల విశ్వాసంతోనే కాంగ్రెస్ విజయం

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, డిసెంబరు18, ప్రభాతవార్త:** పరిగి నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయాలు నియోజకవర్గ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచాయని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుతవంపై ఉన్న విశ్వాసంతోనే సర్పంచ్‌లుగా ఎన్నుకున్నారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయి కార్యకర్తల అంకితభావం,పోరాట పటిమకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి పల్లె ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీలతో గెలిపించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గురువారం పరిగి నియోజకవర్గంలోని గ్రామాలలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసే దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్. సూచించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి, దశలవారీగా వాటిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులకు ఎమ్మెల్యేగా తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. పరిగి నియోజకవర్గంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి 137 మంది అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు. నియోజకవర్గంలో మొత్తం 20 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని,దోమ 22, చౌడపూర్ 20 , అభ్యర్థులు ,పరిగి మండలం14 , కుల్కచర్ల 23 , పూడూరు 24 ,గండిడ్, 17, మహమ్మదాబాద్ 17 అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారని ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మద్దతుతో ప్రజాపాలనను మరింత బలోపేతం చేస్తామని,సమగ్ర అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి,సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ ఏ అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారధి పంతులుగారు, మండల అధ్యక్షులు సురేంద్ర ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు ఏరగడపల్లి కృష్ణ, ఆత్మ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ , అశోక్, చిన్న నరసింహులు, భాస్కర్, మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న పలువురు నాయకులు

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కేశంపేట ,డిసెంబరు 18, ప్రభాత వార్త :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు శంకరమ్మ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు . గ్రామ ప్రజా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు రూ5 వేలు ఆర్థిక సాయం అందించారు. వారితోపాటు గ్రామపంచాయతీ ద్వారా రూ.10 వేలు గ్రామ ప్రజా ప్రతినిధుల ద్వారా రూ.6 వేలు ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ సఫూరా ఆమేర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు సభ్యులు చంద్రయ్య , రిజ్వానా బేగం మోహిజ్, మంజుల జంగేష్, నాగరాజు, వెంకటమ్మ మల్లయ్య నాయకులు జంగయ్య, మల్లయ్య, శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు, శేఖర్, శివ, బాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ సేవలు మరువలేనివి

**..టిడబ్ల్యుఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరీబాయి గణేష్, మైల సైదులు**

**..జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించిన టిడబ్ల్యూజెఎఫ్**

**తలకొండపల్లి, డిసెంబరు 18, ప్రభాత వార్త :** తలకొండ పల్లి మండల సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) నాయకులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తక్కళ్ళపల్లి రాజేందర్ స్వగృహానికి వెళ్ళిన టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ శేరీబాయి, మైల సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, తలకొండపల్లి జర్నలిస్టులు శంకర్, తిరుపతయ్య, శ్రీను, అమన్ గల్ విలేకరి శేఖర్ తదితరులు రాజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తండ్రి కృష్ణయ్య,రాజేందర్ సతీమణి రమాదేవి, కూతురు జెస్సికా, కుమారులను వారు పరామర్శించారు. రాజేందర్ జర్నలిస్టు వృత్తిలో ఎంతో మెరుగైన పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఆయన సేవలను టిడబ్ల్యూజెఎఫ్ కొనియాడింది. రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక భూమిక నిర్వహించారని, కల్వకుర్తి నియోజకవర్గంలో అనేకమందికి తలలో నాలుకలా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజేందర్ కుటుంబానికి టిడబ్ల్యూజెఎఫ్ సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. విద్య, వైద్య తదితర విషయాలలో అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుకు రావాల్సిన ప్రభుత్వం సంక్షేమ నిధి తదితర విషయాలలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కూడా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. ఎంతోమంది నాయకులతో ప్రజాప్రతినిధులతో రాజేందర్ కలిసి పనిచేసిన సందర్భాలు ఉన్నాయని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా అత్యంత సన్నిహితంగా ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజేందర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు తీర్పు మోదీ,అమిత్ షా చెంప దెబ్బలాంటిదే

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి**

**రంగారెడ్డిఅర్బన్,డిసెంబరు12,ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టు తీర్పు ప్రధాని,కేంద్రా హోం మంత్రిలకు చెంప దెబ్బలాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. గురువారం శంషాబాద్ లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శంషాబాద్ కేంద్రంలో ఎఐసిసి ,టిపిసిసీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని వేధించడమే నేషనల్ హెరాల్డ్ కేసు లక్ష్యం అని కేవలం రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే కేసులు దాఖలు చేశారన్నారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నరేంద్ర మోదీ,అమిత్ షాలకు చెంపదెబ్బలాంటిదన్నారు. భవిష్యత్తులో ప్రజలను వేధించబోమని పేర్కొంటూ వారు రాజీనామా చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ హెరాల్డ్ కేసు ఓ తప్పుడు కేసుగా వారు అభివర్ణించారు. కేవలం రాజకీయ ప్రతీకారం,దురుద్దేశంతోనే ఈ కేసును కొనసాగించారని ఆయన ఆరోపించారు. 1938లో స్వాతంత్ర్య సమరయోధులు ఈ (నేషనల్ హెరాల్డ్) పత్రికను ప్రారంభించారనీ దీనిని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు మనీలాండరింగ్ వంటి విషయాలతో ముడిపెట్టి అప్రతిష్ట పాల్జేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నిజం ఏమిటంటే ఈ కేసులో ఏమీ లేదనీ అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించడమే,గాంధీ కుటుంబాన్ని అవమానించడమే బిజెపి ఈ కేసును ఒక సమస్యగా మార్చడానికి ప్రయత్నిస్తోంది అని షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత బిజెపి రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఈడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుందనీ కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చిందన్నారు. సత్యం గెలిచిందనీ కోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్,ఎల్బీనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రామ్మోహన్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు ఏనుగు జంగారెడ్డి,మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సదాలక్ష్మి,సానం శ్రీనివాస్ గౌడ్,కొత్తకురుమ శివ కుమార్,ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్‌పల్లి నరేందర్,శంషాబాద్ మున్సిపల్ ప్రెసిడెంట్ సంజయ్ యాదవ్,శంషాబాద్ మండల అధ్యక్షుడు నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్,జిల్లా అధ్యక్షులు రోహిత్ రెడ్డి,టిపిసిసి సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా డివిజన్ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతూన్న జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

# అనారోగ్యంతో ఆర్మీ జవాన్ శ్రీనివాస్ మృతి

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్,మాజి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి**

**దోమ,డిసెంబరు12,ప్రభాతవార్త:** మండల పరిదిలోని దాదాపూర్ గ్రామనికి చెందిన ఆర్మీ జవాన్ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి గురువారం నాడు మృతుడు శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇస్తు ఆర్థిక సాయం అందించారు. అలాగే శ్రీనివాస్ సోదరుడికి ప్రభుత్వ పరంగా ఉద్యోగం లేదా ఉపాధి కల్పించే దిశగా తగిన సహాయ సాహకారాలు అందిస్తామని స్వచ్ఛంగా హామి ఇచ్చారు. దేశ పక్షాన సేవలందించిన జవాన్ అకాల మరణం తిరని లోటుని,ఆయన సేవలను ఇప్పటికి గుర్తించుకుంటమని ఎమ్మెల్యే టిఆర్ఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మీ ఆధికారులతో మాట్లడి మృతి చెందిన వివారలను ఆడిగి తెలుసుకొని అనంతరం శ్రీనివాస్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆర్మి జవాన్ మృతి చెందిన విషయము తెలుసుకున్న పర్గి మాజి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించికుటుంబవ్యక్తులకు మనోధైర్యాన్ని అందించి పరామర్శించారు. ఈ కార్యక్రమములో గ్రామస్తులు పాల్గొన్నారు.